పోలీసు పిజిఆర్ఎస్‌కు 25 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అర్జీని పరిశీలిస్తున్న ఎస్‌పి నరసింహకిషోర్

సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన పోలీసు పిజిఆర్ఎస్‌కు 25 ఫిర్యాదులు అందాయి. ఎస్‌పి డి.నరసింహకిషోర్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచే సంబంధిత స్టేషన్ అధికారులతో మాట్లాడి నిబంధనల ప్రకారం వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి(అడ్మిన్) ఎన్‌బిఎం.మురళీకృష్ణ, అడిషనల్ ఎస్‌పి(లా అండ్ ఆర్డర్) ఎవి.సుబ్బరాజు పాల్గొన్నారు.

వసతిగృహాలపై ధరల బండ

- నేతి బీర చందంగా మెనూ అమలు
- పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు
- తలలు పట్టుకుంటున్న వార్డెన్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలపై తీవ్రంగా పడుతోంది. ఫలితంగా మెనూ అమలు నేతి బీర చందంగా మారుతోంది. గడిచిన నాలుగేళ్లలో ధరలు గణనీయంగా పెరిగాయి. అప్పుడు నిర్ణయించిన ధరలకు అనుగుణంగా భోజనం ఇప్పటికీ అందించడం సాధ్యమా? అని వార్డెన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని హాస్టల్‌లో మెనూ అమల్లోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెరగకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

జిల్లాలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి వసతిగృహాలన్నీ కలిపి మొత్తం 61 ఉన్నాయి. వీటిలో పాఠశాల విద్యార్థులు ఉండే వసతిగృహాలు(ప్రీ మెట్రిక్) 33 కాగా కళాశాల విద్యార్థులు ఉండే హాస్టళ్లు (పోస్ట్ మెట్రిక్) 28 ఉన్నాయి. ప్రస్తుతం వీటిలో మొత్తం

వసతిగృహాలు	ప్రీమెట్రిక్	పోస్ట్ మెట్రిక్	విద్యార్థులు
బిసి సంక్షేమం	08	13	1,347
ఎస్‌సి సంక్షేమం	24	08	2,300
ఎస్‌టి సంక్షేమం	01	07	1,466

5,113 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరందరికీ ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాల్సి ఉంది. కాని ఇది పూర్తిస్థాయిలో అమలు కావట్లేదు. ప్రతి ఏటా నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెట్టడం పరిపాటిగా మారుతోంది. దీంతో విద్యార్తులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టేందుకు వసతిగృహాల సిబ్బంది, సంక్షేమాధికారులు నానా అవస్థలు పడుతున్నారు. ధరల పెంపునకు చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

గతేడాది కేజీ కందిపప్పు ధర రూ.70కాగా ప్రస్తుతం రూ.110కు చేరింది. 3 నెలల క్రితం రూ.160కి చేరిన విషయం విధితమే. తాజాగా ధర తగ్గడంతో కొంత ఊరట లభించింది. లీటరు రూ.80 ఉండే పామాయిల్ ధర రూ.110కి చేరింది, చింతపండు కేజీ రూ.99 నుంచి రూ.180కి పెరిగింది. పెసరపప్పు రూ.80 నుంచి రూ.140కు చేరింది. గ్యాస్ సిలిండర్ ధర రూ.850 నుంచి రూ.930కి చేరింది. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలు పెంచాలని వార్డెన్లు కోరుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీలతో నిర్దేశిత మెనూ అమలు కష్టంగా ఉంటుందని వారు వాపోతున్నారు.

అమలు చేయాల్సిన మెనూ ఇదీ...

రోజూ ఉదయం పాలు, అల్పాహారం, వేరుశనగ చిక్కీలు, వారంలో ఆరుసార్లు కోడిగుడ్లు, మూడు రోజులు కోడి మాంసం, రోజూ రాత్రి పూట భోజనం తర్వాత అరటి పండు ఇవ్వాలి. ఉదయం అల్పాహారం మధ్యాహ్నం, రాత్రి భోజనాల్లో కూరలు, పెరుగు ఉండాలి. ఆదివారం కాకుండా మిగతా సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనంలో సాంబారు, గుడ్డు కూర ఉండాలి.

మెస్ ఛార్జీలు ఇలా...

వసతిగృహాల్లో ఉండే మూడో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు మెస్ ఛార్జీలుగా ఒకొక్కరికి నెలకు రూ.1,150 చొప్పున, ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1,400 చొప్పున, ఇంటర్మీడియెట్ ఆపై చదివే విద్యార్థులకు రూ.1,600 చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. 2023లో సవరించిన డైట్ ఛార్జీల ప్రకారం చూస్తే గుడ్డుకు రూ.3 చొప్పున ప్రభుత్వం ఇస్తుండగా ప్రస్తుతం వాటి ధర మార్కెట్లో రూ.6.50 ఉంది. కిలో చికెన్ ధరలో రూ.90, కిలో కందిపప్పు, పామాయిల్ రూ.40 చొప్పున పెరిగాయి. నిత్యావసరాల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం చెల్లించే ధరకు, బయట మార్కెట్‌లో ఉన్న ధరకు భారీ వ్యత్యాసం ఉండడంతో ఏం చేయాలో తెలీక వార్డెన్లు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఉన్నతాధికారులు ఎక్కడ బాధ్యులు చేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. బిల్లుల చెల్లింపులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పనితీరును మెరుగు పర్చుకోవాలి

కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పిజిఆర్ఎస్‌కు రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన అర్జీలు అధికంగా వస్తున్నాయని, ఈ శాఖలు పనితీరును మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జెసి వై.మేఘస్వరూప్, డిఆర్ఒ టి.సీతారామమూర్తిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్ అనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడారు. డివిజన్ స్థాయిలోనే పరిష్కారం కావాల్సిన సమస్యలు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమానికి రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో వస్తున్న అర్జీలలో 90 శాతం మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు.

గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నప్పుడు సంబంధిత భూ యజమానులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, మ్యుటేషన్ దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. భూముల మ్యుటేషన్ తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా వివరించే 'స్పీకింగ్ ఆర్డర్' తప్పనిసరిగా ఇవ్వాలని తహశీల్దార్లకు సూచించారు. జిఎస్‌టి సంస్కరణలతో వస్తువుల ధరలు తగ్గిన నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపిడిఒలు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు తప్పని సరితా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలకు నత్తల సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో, మండలాల వారీగా సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం కోసం తగిన సూచనలు చేయాలన్నారు. పాడి పశువులలో అంటురోగాలు ఎక్కడైనా తలెత్తిన పక్షంలో, బాధిత పశువులను వేరుగా ఉంచేలా అవగాహన కల్పించాలన్నారు.

సోమవారం కలెక్టరేట్ వద్ద మొత్తం 149 పీ.జి.ఆర్.ఎస్ దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. రెవెన్యూ 78 పంచాయత్‌రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 24, హోమ్ శాఖకు 11, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 10 ఫిర్యాదులు అందాయి. మిగిలిన 9 శాఖలకు కలిపి 26 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డిఆర్వో టి సీతారామ మూర్తి, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, డిపిఒ వి.శాంతామణి, ఎడి సర్వే బి.లక్ష్మీనారాయణ, డిఎస్ఒ వి.పార్వతి, పౌర సరఫరాల శాఖ డిఎం బి.గణేష్‌కుమార్, ఆర్ అండ్‌బి ఎస్ఇ ఎస్‌బివి.రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ కె.గిరిధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, డిఎంఅండ్‌హెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, డిసిఒ ఎం.వెంకటరమణ, లేబర్ సహాయ కమిషనర్ ఎస్ఎం.వలీ, డిటిఒ (రవాణా) ఆర్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సారా నిర్మూలనలో భాగస్వాములు కావాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సారా అమ్మకాలు, రవాణా నిర్మూలనలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సారా రవాణా, అమ్మకాలపై ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు., ప్రజలు ధైర్యంగా ముందుకొచ్చి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సారా నిర్మూలన-ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ మిషన్ పని చేస్తోందన్నారు. సారా వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు., నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం 'నవోదయం 2.0' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో 19 మండల స్థాయి కమిటీలను, 240 గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నాటు సారా తయారీ, నిల్వ, రవాణా లేదా విక్రయాలపై 14405 నెంబరుకు సమాచారం ఇవ్వొచ్చన్నారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఎక్సైజ్ శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటారన్నారు.

జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య మాట్లాడుతూ నవోదయం 2.0లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకూ 313 అవగాహనా సమావేశాలు నిర్వహించామన్నారు. 63 దత్తత అధికారులు నియమించామని తెలిపారు. అనంతరం 'నవోదయం 2.0-14405 కాల్ సెంటర్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెసి వై.మేఘస్వరూప్, అదనపు ఎస్‌పి ఎవి.సుబ్బరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్.లావణ్య, ఆర్‌డిఒలు కృష్ణనాయక్, రాణి సుస్మిత, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివిఎస్.మూర్తి, డిఎస్ఒ వి.పార్వతి, డిఎంహెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, డిఐ పిఆర్ఒ కె.లక్ష్మీనారాయణ, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ బి.శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కెఎన్.జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడికి ఖండన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఐలూ జిల్లా కార్యదర్శి ఎకెఎస్.మల్లేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నించిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురి చేసిందని తెలిపారు. బుల్డోజర్ న్యాయానికి వ్యతిరేకంగా ప్రధాన న్యాయమూర్తి వాఖ్యానించిన సంధర్భంలో ఈ ఘటన జరగడం గమనార్హమన్నారు. దళితులకు వ్యతిరేకంగా వ్యవహరించే సనాతనవాదం కూడ ఈ దాడి వెనుక కనబడుతోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్న ఆలోచనలు సహజమని, వాటిని అంగీకరించని దుందుడుకుతనం ఈ దాడి యత్నంలో కనపడుతోందన్నారు. ఇది ప్రజాస్వామ్యం, దేశ రాజ్యాంగం పై జరిగిన దాడిగా ఆలిండియా లాయర్స్ యూనియన్ భావిస్తుందన్నారు.

98శాతం ఈ-క్రాప్ నమోదు

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో ఈ-పంట నమోదు 98 శాతం పూర్తయ్యిందని ఎఒ కె.వేణుగోపాలకృష్ణ తెలిపారు. వరి మొత్తం 7,805 ఎకరాలు మినుములు62 ఎకరాలు అరటి 616 ఎకరాలు కొబ్బరి, కోకో 5,292 ఎకరాలు, వేరుశెనగ 145 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 1,230 ఎకరాలు, నిమ్మ 96 ఎకరాలు, జీడి మామిడి 833 ఎకరాలు, బొప్పాయి 40 ఎకరాలు, కాయగూరల తోటలు 120 ఎకరాల్లో పంట నమోదు చేశారన్నారు.

కార్టూ'నిజం'



సెంట్రల్ జైళ్లు కిటకిట

- 3,764 మంది ఉండాల్సినచోట 4,988 మంది ఖైదీలు

నన్నయలో మెగా ఫుడ్ ఫెస్టివల్

14,15,16 తేదీల్లో ఏర్పాటుకు సన్నాహకాలు

ప్రజాశక్తి - రాజానగరం

ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమై చక్కని రుచులు, అభిరుచులకు వేదికైన గోదావరి జిల్లాల ప్రాశస్త్యాన్ని తెలియజెప్పేలా, ఈ ప్రాంత ప్రజల వంటకాల గొప్పతనాన్ని ఇనుమడింపజేయడానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో మెగా ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని విసి ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగ అధ్యాపకులతో ఫుడ్ ఫెస్టివల్‌కు సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యూనివర్శిటీకి సంబంధించి రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లి గూడెం క్యాంపస్‌లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుంచి సిబ్బంది, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ దీనిలో భాగస్వామ్యం కావొచ్చన్నారు. మెగా ఫుడ్ ఫెస్టివల్‌కు సంబంధించి 14న క్విజ్, డిబెట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తారని తెలిపారు. 15,16 తేదీల్లో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆసక్తి గలవారు వంటలు సిద్ధం చేసుకొని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ప్రదర్శించొచ్చన్నారు. చక్కని విభిన్న రుచులతో ఆరోగ్యకరమైన, సంప్రదాయ వంటలను ప్రదర్శించిన వారి ప్రతిభను గుర్తించి 16న బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ భాగస్వామ్య సర్టిఫికెట్లను అందిస్తామన్నారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధాలు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయ న్నారు. తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పిజ్జాలకు, బర్గర్లకు అలవాటుపడిన నోటికి అచ్చమైన ఆవకాయ వంటి సంప్రదాయ రుచులు తెలియడం లేదన్నారు. పరాయీకరణకు లోనైపోతున్న జాతికి సంప్రదాయ ఆహారపు అలవాట్లు, వంటకాలను ఆరోగ్యకరమైన జీవితాన్ని, గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే ప్రయత్నమే మెగా ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం అన్నారు. కాబట్టి అందరూ దీనిలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మెగా ఫుడ్ ఫెస్టివల్‌కు సంబంధించిన మరిన్ని వివరాలకు యూనివర్సిటీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాన్ని లేదా యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కెవి.స్వామి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డి.కళ్యాణి, అధ్యాపకులు ఎంఎం.కృష్ణవేణి, కె.సింధుజ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ యూనివర్శిటీ వీసీ ప్రసన్నశ్రీ

పారిశుధ్యకార్మికులతో పూర్ణిమరాజు

కార్మిక చట్టాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ రాజవోలులో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు డిమాండ్ చేశారు. రాజవోలు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సోమవారం సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పూర్ణిమరాజు మాట్లాడారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమస్యలకు పరిష్కారమయ్యే వరకూ పోరాడతామన్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పడాల రామకృష్ణ మాట్లాడుతూ సమస్యలపై ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, కాంతారావు, నాగేశ్వరరావు, చిన్న రాజు, జె.మేరీ, పిల్లి రాజు, గెడ్డం అబ్బులు, మాదాల రాజు, కె.రాము తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్, కరాటే జట్ల ఎంపిక పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్‌కు సంబంధించి ఫుట్‌బాల్, కరాటే జిల్లా జట్ల ఎంపికలు పూర్తయ్యాయి. ఎస్‌జిఎఫ్ గేమ్స్ జిల్లా విద్యాశాఖ అధికారి కంది వాసుదేవరావు ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌కెవిటి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ ఎంపికలు జరిగాయి. ఫుట్‌బాల్ అండర్-14 బాలురు, బాలికలు, కరాటే అండర్ 14, 17 బాలురు, బాలికల ఎంపికలు పూర్తయ్యాయి. ఈ ఎంపికలను ఫిజికల్ ఎడ్యుకేషన్ జోన్ -2 రీజినల్ ఇన్‌స్పెక్టర్ జాన్సన్ పరిశీలించారు. క్రీడాకారులకు పెట్టే ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేవారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కర్యాక్రమాన్ని పర్యవేక్షించిన డిఇఒ కార్యాలయ ఎడి వెంకట్రాజు, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్‌లను అభినదించారు. ఈ జిల్లా జట్టులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీలు ఎవిడి.ప్రసాదరావు, వి.భువనేశ్వరి, తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, కార్యదర్శి ఎస్.వీరబాబు, ట్రెజరర్ జైకుమార్ డివిజనల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వి.సింహాద్రి, ఎ.మల్లికార్జునరావు, ఎడి ప్రసాద్ పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు అందిస్తున్న చక్రవర్తి

టివిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కడియం

కడియపులంక(బుర్రిలంక)కు చెందిన టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ ఈశ్వరఫామ్ నర్సరీ అధినేత, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల విష్ణు చక్రవర్తి పుట్టినరోజును పురస్కరించుకుని టివిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ధవళేశ్వరంలోని స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్‌లో పేదలకు అన్నదానం, బొమ్మూరు లెప్రసీ కాలనీలో వ్యాధి గ్రస్తులకు, ఆరుబయట ఫుట్ పాత్ నివాసితులకు భోజనాలు అందజేశారు. కడియం ప్రభుత్వఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. ధవళేశ్వరంలోని పలుకు బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, రొట్టెలు అందించారు. అనంతరం బుర్రిలంకలో తన నర్సరీ నందు సుమారు 200 మంది పేదలకు నూతన దుస్తులను అందించి, విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో చక్రవర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తన పుట్టిన రోజున ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటువంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందాన్ని, ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని విష్ణు చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చక్రవర్తి సేవలను కొనియాడుతూ, అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న వైద్యుల సమ్మె

చాగల్లు : పిహెచ్‌సిల్లో వైద్యుల సమ్మె సోమవారం కూడా కొనసాగింది. చాగల్లు, బ్రాహ్మణగూడెం, కలవలపల్లి, మార్కొండపాడు గ్రామాల్లోని పిహెచ్‌సిల వైద్యులు సమ్మెలో పాల్గొన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోటా, నిర్దేశిత కాల వ్యవధిలో ఉద్యోగోన్నతలు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు అమలు చేయాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌తో జరిగిన చర్చలు విఫలం కావడంతో వైద్యులు సమ్మెను కొనసాగిస్తున్నారు. పీజీలో సీట్లను తగ్గించడం వలన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సేవలు చేయాలనే డైరెక్ట్ పీజీ వైద్యులకు అవకాశాలు తగ్గనున్నాయి. భవిష్యత్తులో పీజీ సీట్లను పెంచడం వల్ల పోస్టులు పెరగవని కమిషనర్ తెలియజేశారు. (వైద్య విద్య అభ్యసించే విద్యార్థులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి వైద్యం అందిస్తున్నారు.

చట్ట విరుద్ధంగా ఉపాధి పనులు

- కొవ్వూరులో ప్రతిపాదించి గోపాలపురం పనులు
- మొన్న రూ.కోటితో ప్రయివేటు పరిశ్రమకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వైస్ ఎంపిపి

ప్రజాశక్తి- కొవ్వూరు

కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో రూ.20 కోట్లతో చేపట్టే 112 ఎన్‌ఆర్ఇజిఎస్ పనులు చట్ట విరుద్ధంగా ప్రతిపాదించారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వీరమళ్ల నారాయుడు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2024 -25 సంవత్సరానికి ప్రతిపాదించిన ఈ ఉపాధి పనులు అత్యధిక శాతం గ్రామసభల్లో ఆమోదించలేదని, గ్రామ సభలే నిర్వహించలేదన్నారు. చట్ట ప్రకారం గ్రామ, మండల జిల్లా వార్షిక ప్రణాళికలో ఆమోదించిన పనులు మాత్రమే చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులకు మాత్రం ఎటువంటి వార్షిక ప్రణాళిక ఆమోదాలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఎన్‌ఆర్ఇజిఎస్ నిబంధనలను అనుసరించి ఎంపిడిఒ ద్వారా ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రతిపాదించిన ఈ పనులకు మాత్రం ఎంపిడిఒ ప్రమేయం లేకుండా ఎంఎల్ఎను మధ్యపెట్టి వారి లెటర్ ద్వారా డ్వామా పీడీ కలెక్టర్‌కు ప్రతిపాదన పంపారన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ప్రతిపాదించిన ప్రొసీడింగ్స్‌లో 98వ అంశమైన పనిని గోపాలపురం నియోజకవర్గ పరిధిలో చేస్తున్నారని ఆయన తెలిపారు. గౌరీపట్నం శివారు కొండగూడెం కొంత రోడ్డులో ధర్మవరం జడ్‌పి రోడ్డు నుంచి దేచర్ల పుంత రోడ్డుగా ఈడబ్ల్యూఎం రోడ్డును కొవ్వాడ కాలం వరకు మొదటి లేయర్ వేశారన్నారు. ఈ రోడ్డుకు కొవ్వాడ కాలువ నుంచి లింక్ రోడ్ లేదన్నారు. కొవ్వూరులో ప్రతిపాదించిన ఈ రహదారిని పక్క నియోజకవర్గ పరిధిలో రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఈ పనిని రద్దు చేయాలని ఆయన కోరారు. ప్రొసీడింగ్స్‌లో పొందుపరిచిన 22, 23, 24,25 పనులకు సంబంధించి ఐ.పంగిడి పంచాయతీ పరిధిలో ఏ విధమైన గ్రామసభ నిర్వహించలేదని, ప్రతిపాదన కానీ ఆమోదం గాని చేయలేదని పంచాయతీ కార్యదర్శి వివరణ ఇచ్చిన లేఖను సైతం ఆయన కలెక్టర్‌కు సమర్పించారు. రూ. కోటితో ఒక ప్రైవేట్ పరిశ్రమకు 800 మీటర్ల పొడవునా, కుడి ఎడమ భాగాలుగా నాలుగు ముక్కలుగా విభజించి చట్టవిరుద్ధంగా 7.5 మీటర్లు రోడ్డు నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇదే అంశాన్ని గతంలో ప్రజాశక్తి దినపత్రికలో 'పక్కా దారీ.... నిధులు పక్క దారి' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఇదే రహదారికి గతంలో రూపు పది లక్షలు మండల పరిషత్ నిధులు వినియోగించి రోడ్డు నిర్మాణం చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 23న గ్రామసభలు మరియు వార్షిక ప్రణాళికలో ఆమోదించిన పనులకు మాత్రమే పరిపాలన ఆమోదం ఇవ్వాలని కోరారు. చట్ట విరుద్ధంగా ఎమ్మెల్యేను జిల్లా చట్ట విరుద్ధంగా ఎంఎల్ఎను, కలెక్టర్‌ను తప్పుదారి పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ సభల్లో ఆమోదం ఉన్న పనులకు మాత్రమే పరిపాలన ఆమోదం ఇవ్వాలని కోరారు.

గోపాలపురంలో ఉపాధి పనులు చేపడుతున్న రోడ్డు ఇదే...

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 12 మంది అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో మార్గని వెంకటేశ్వరరావు ఫామ్ హౌస్ వద్ద పేకాట ఆడుతున్న 12 మందిని రాజానగరం పోలీస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఎస్ఐ పి.నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు.. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో 12 మంది పేకాడుతూ పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ.19,840 నగదు, పేకముక్కలు, 9 బైకులు, 9 సెల్ ఫోన్లు, ప్లాస్టిక్ టేబుల్, పది కుర్చీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో సోమవారం పాసింజర్ ఆటో టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొని ప్రమాదం తప్పింది. అన్నవరం నుండి పోలవరం వెళ్లేందుకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో డివైడర్‌ను ఢీకొని ఆగింది. అదే సమయంలో ఏదైనా లారీ వేగంగా వచ్చి ఉంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు తెలిపారు. నిత్య ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా నిర్లక్ష్యంగా ఆటోలో పరిమితికి మించి 22 మంది మహిళలతో అంత దూరం ప్రయాణం చేయడాన్ని పలువురు తప్పు పట్టారు.

రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త మృతి

ప్రజాశక్తి-రంగంపేట (గండేపల్లి)

రంగంపేట మండలం కోటపాడు ఎడిబి రోడ్డులో సోమవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన కర్రి వీరలక్ష్మి (40), కర్రి గణేష్ (45) బైకుపై రాజమహేంద్రవరం వెళుతుండగా కోటపాడు దాటిన వెంటనే ఎడిబి రోడ్డులో వెనక నుండి కారు ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పెద్దాపురం పోస్టుమార్టం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బైకు చోరీ కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

ప్రజాశక్తి - గోపాలపురం

బైకు చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. 2024 ఆగస్టు నెలలో గోపాలపురం బరోడా బ్యాంక్ పక్కన బార్బర్ షాప్ వద్ద తురాయి సత్యనారాయణకు చెందిన బైకును తాడేపల్లిగూడెంకు చెందిన పూలపల్లి శివ సుబ్రహ్మణ్యం, మరపట్ల రాజ్‌కుమార్ దొంగిలించారు. దీనిపై అప్పటి ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకుని రిమాండ్‌కు పంపించారు. అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో కొవ్వూరు సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి నిందితులను జైలు శిక్ష విధించారనిఎస్ఐ తెలిపారు. నిందితులపై పలు పాత కేసులు కూడా ఉన్నాయన్నారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఎపిపి డి.బాబూరావు వాదనలు వినిపించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంఖవరం మండలం ఎస్.జగ్గంపేటకు చెందిన పడాల కుశరాజు(49) గడ్డం లోవ కుమార్ బైకుపై పిఠాపురంలో వెళ్లి తిరిగి వస్తుండగా గొల్లప్రోలు ఐబిసి కాలనీ వద్ద గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయారు దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా కుశ రాజు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

9 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లిలో ఘర్షణలకు పాల్పడుతున్న 9 మందిపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొవ్వూరు

మండలంలోని వాడపల్లికి చెందిన అమలాపురం బాబు(25) ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిఐ పి.విశ్వం తెలిపిన వివరాల మేరకు ఫైనాన్స్‌లో తీసుకున్న మోటార్ సైకిల్‌కు సంబంధించిన వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. మృతుడు బాబు ఉరి వేసుకున్న సమయంలో ఇంటి వద్ద వృద్ధురాలైన నానమ్మ మాత్రమే ఉందన్నారు. తల్లి గతంలోనే మృతి చెందగా ప్రస్తుతం తండ్రి సత్యనారాయణతో కలిసి ఉంటున్నాడని తెలిపారు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-గోకవరం

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు సోమవారం గోకవరం సూర్యా ఫంక్షన్ హాల్లో ఎస్‌టియు గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు డానియేల్‌బాబు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు త్రినాథ్‌బాబు, మండల శాఖ అధ్యక్షులు రమణ శర్మ, కార్యదర్శి నాగేంద్రబాబు, ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు రత్నబాయి, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, తహశీల్దార్ రామకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి చర్యలు

జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి-గోకవరం

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక పాడిరైతుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టిందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్‌బాబుతో కలిసి కామరాజుపేట పంచాయతీ పరిధిలోని జగన్నాథపురంలో పిల్లి సత్యనారాయణ ఇంటి వద్ద గోకులం షెడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి పాడి రైతుకూ మినీ గోకులం షెడ్ల మంజూరు చేస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గాల కన్నా జగ్గంపేట నియోజకవర్గానికి ఎక్కువ కేటాయింపులు తీసుకొచ్చామన్నారు. వైసిపి పాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాటికి పూర్వ వైభవం తెచ్చిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పశువుల నివాసానికి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎంఎల్‌సి రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశు పోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, ఉపాధి ఎపిఒ, కూటమి నాయకులు, అధికారులు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

దాక్షారామ పిహెచ్‌సిలో వైద్య సేవలు అందిస్తున్న స్టాఫ్ నర్స్ కోటేశ్వరీ

సమ్మెలోనే పిహెచ్‌సిల వైద్యులు

సిబ్బందితోనే రోగులకు వైద్యం పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - రామచంద్రపురం

చర్చలు విఫలం కావడంతో వైద్యులు ఇంకా సమ్మెలోనే కొనసాగుతున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు పూర్తిగా సమ్మెలో పాల్గొనడంతో రోగులు ఇక్కట్లకు గురవుతున్నారు. దీంతో ఆయా ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సులే వచ్చిన రోగులను పరీక్షించి మందులు అందజేస్తున్నారు. సమస్యాత్మ కంగా ఉన్న కేసులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. నియోజకవర్గంలో ద్రాక్షారామ, కుందూరు, పామర్రు, వెల్ల పిహెచ్ సిలలో రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. అన్ని ఆరోగ్య కేంద్రాల్లోనూ ఇద్దరు వైద్యులు సమ్మెలో పాల్గొనడంతో ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఇక ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సమ్మెలో పాల్గొనడంతో హోమి యో వైద్యులను, ఆయుష్ వైద్యులను ఆయా ఆరోగ్య కేంద్రాలకు డిప్యూటేషన్ పై బదిలీ చేసింది. అయితే ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న హోమియో వైద్యులు కేవలం అత్యవసర కేసులను పరీక్షించి వారిని ఏరి యా ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందాలంటే కచ్చితంగా వైద్యులు సేవలు అందించాల్సి ఉంది. ఇక సమస్యల పరిష్కా రం అయ్యేవరకు ఆరోగ్య కేంద్రం లో వైద్యులు సమ్మె పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు నడుంబిగించి నట్లు తెలుస్తుంది. ఈ మేరకు వైద్యులు సోమవారం చలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ద్రాక్షారం ఆరోగ్య కేంద్రానికి వైద్యుల సమ్మెతో హోమియో ఆసుపత్రి నుంచి డాక్టర్ ప్రతిమను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. కోటిపల్లి హోమియో వైద్యులు సుదీప్‌ను కుందూరు ఆరోగ్య కేంద్రానికి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. అయితే హోమియో వైద్యులు ఇంగ్లీష్ వైద్యంపై అంతగా అవగాహన లేకపోవడంతో వచ్చిన కేసులను పరిశీలించి ఏరియా ఆసుపత్రులకు పంపిస్తున్నామని డాక్టర్ ప్రతిమ ప్రజాశక్తికి తెలిపారు.

ఎన్‌టిఆర్ విగ్రహం పరిశీలన

యానాం : టిడిపి వ్యవస్థాకుడు, ఎన్‌టి.రామారావు, పుదుచ్చేరి పూర్వ లెఫ్టినెంట్ గవర్నర్ కోన ప్రభాకరరావు విగ్రహాల ఏర్పాటుకు రీజెన్సీ పరిశ్రమలు, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జిఎన్. నాయుడు శ్రీకారం చుట్టారు. సోమవారం కొత్తపేటలో రూపొందించిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని నాయుడు పరిశీలించారు. యానాం జాతీయ రహదారిని ఆనుకుని మెట్టకూరు బైపాస్, రవి జూనియర్ కళాశాల సమీపంలో ఎన్‌టిఆర్ విగ్రహం, పి.మలవరం వై జంక్షన్ వద్ద కోన ప్రభాకరరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఆయన వెవంట ఈలప్రోలు విష్ణువర్ధనరావు, చింతా కొండలరావు, రీజెన్సీ పబ్లిక్ స్కూల్ హెచ్‌ఎమ్ ప్రసాదరావు ఉన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, జెవివి నాయకులు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు గోడపత్రికను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జె.సత్యనారాయణ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా జెవివి విద్యార్థుల్లో చదువు పట్ల పోటీ తాత్వాన్ని, సైంటిఫిక్ ఆలోచనను కలిగించి, సైంటిఫిక్ జీవన విధానం అలవర్చుకునేందుకు కృషి చేస్తుందన్నారు. అందులోభాగంగానే విద్యార్థి చెకుముకి సైన్సు మాసపత్రికను నడుపుతున్నట్లు చెరప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ పత్రిక సర్క్యులేట్ అవుతుందని, పిల్లలలో నిబిడీకృతమై ఉన్న సామర్థ్యాలను వెలికి తీయుటకు జెవివి 1988 నుంచి చెకుముకి సైన్సు సంబరాలను నాలుగు స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అక్టోబరు 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండల, పట్టణ స్థాయి, నవంబర్ 23న జిల్లా స్థాయి, డిసెంబర్ 12, 13, 14 తేదీలలో రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి పివివివి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు ఇచ్చారని, జిల్లాలో అందరు విద్యాధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులను చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనేట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు, జిల్లా కల్చరల్ కన్వీనర్ సిహెచ్.తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సదస్సులో మాట్లాడుతున్న ఫారెస్టు రేంజర్ ఈశ్వరరావు

అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ అధికారి జి.ఈశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని వన్నె చింతలపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం జి.నాగసత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అడవుల వలన ఉపయోగాలు, మడ అడవులు పెంచడం వలన లాభాలపై అవగాహన కల్పించారు. చెట్లు లేకపోవడం వలన దివిసీమ ఉప్పెన, 1996లో తుపాను వలన సముద్ర తీర ప్రాంతంలో ఎక్కువగా నష్టం కలిగిందని వివరించారు. మడ అడవుల పెంపకం, సరుగుడు చెట్లు నాటడం, వణ్యప్రాణులను సంరక్షించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, ఎఫ్‌ఎస్‌ఒ డిఎస్‌ఎన్.మూర్తి, ఎఫ్‌బిఒలు ఎం.సత్యసాయిబాబు, యు.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

మామిడికుదురు జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కార్యాక్రమాన్ని సోమవారం నగరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి కూనపరెడ్డి సురేష్ మాట్లాడారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాలె సుబ్బారావు, పంచాయితీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జిఎస్‌టి తగ్గింపుపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిబాబు, ఐక్యూ ఎసి కో ఆర్డినేటర్ ఎన్.తులసిలక్ష్మి, వాణిజ్య విభాగ అధిపతి ముబిన్ మహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు. **రావులపాలెం** స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ఎంపిడిఒ సిహెచ్‌విఎఆర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీకర్, డిపిఒ డి.శాంతకుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్‌టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంలో మెలకువలు అవసరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్‌లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించుకోవాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్‌లకు నెల రోజులపాటు ద్రాక్షారామలో ఇవ్వనున్న ఉచిత శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చు కుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్‌లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. మెకానిక్‌ల అభ్యర్థన మేరకు మెకానిక్‌ల అసోసియేషన్ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. నియోజవర్గంలో యువతి యువ కుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని తెలిపారు. బైక్ రిపేర్ శిక్షణ నిపుణులు శివగణేష్ మాట్లాడుతూ మెకానిక్‌లకు స్కానింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు, బలుసు శివప్రసాద్, పెంకె సాంబశివరావు, కోట తాతబ్బాయి, పలివెల ప్రకాష్, తిరుమలరావు, మెకానిక్ యూనియన్ నాయకులు పిల్లా మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల్లో నమ్మకాన్ని పెంచాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అర్జీదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

వి జి ఆర్ ఎ న్ లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించి ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారుల్లో నమ్మకాన్ని పెంపొందించాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆయన పాల్గొన్నారు. మొత్తం 17 అర్జీలు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఇంజినీరింగ్‌కి సంబంధించి 7, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 3, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 3, వార్డు సచివాలయాలకు సంబంధించి మూడు అర్జీలు ఉన్నాయన్నారు. ప్రతి అర్జీనీ నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే కొలమానంగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఒకసారి అందిన అర్జీ మరలా పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజావల్లి, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్‌మలిక్, రెవెన్యూ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, అన్ని విభాగాల హెచ్‌ఒడిలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ నాయకుల రాక

ప్రజాశక్తి - యానాం

ఓట్ల చోరీ, ఇతర ప్రజా సమస్యలపై చర్చించేందుకు పుదుచ్చేరి కాంగ్రెస్ ఎంపీ వి.వైదిలింగం, మాజీ మంత్రులు కందసామి, పెద్ద పెరుమాళ్, ఎంఎల్‌ఎ వైద్యనాథన్, మాజీ ఎంఎల్‌ఎ అనంతరామన్ బృందం మంగళవారం యానాం వస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్ల చోరీపై క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం సాయంత్రం 6 గంటలకు స్థానిక గాజుల గార్డెన్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభిమానులు తరలి రావాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. No. 13/2024
O.S. No. 1007/2023

Between:
పడాల వెంకటరమణ -డిక్రీ హోల్డర్
AND
గంగోలు వెంకటకృష్ణ, S/o. గోవిందరావు, 58 సం॥లు, రేషన్ డిపో డీలర్, వేమగిరితోట, కడియం మండలం, తూ॥గో॥జిల్లా -జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు పిటీషన్‌లో జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 14-10-2025వ సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేని ఎడల సదరు పిటీషన్‌ను పరిహారములను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.మహాలక్ష్మి
పి.శ్రీనివాస్, అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
06-10-25 సెల్: 9640601917

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL, COMMISSION, KAKINADA

C.C. NO. 102/ 2025

Between:
Y.Satyambika ...Complainant
AND
Satya Deva Scooters, Rep. By Its Authorized Person, D.No. 6-232, Achimpeta Junction, Pithapuram Road, Kakinada - 533005 Andhra Pradesh ...1st Opposite Party

The above complainant filed the above case against you for costs of Battery and for damages and you have to appear before the above Hon'ble Commission **on 21-10-2025 at 11-00 a.m.** and submit your objections if any failing which the case will be disposed off in your absence

G.V.S. Vinayaka Rao
Advocate
Kakinada Kakinada
06-10-2025 Cell: 9848479893

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

E.P. No. 47/2017
O.S. No. 167/2014

Between:
శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానం, గున్నేపల్లి అగ్రహారం, rep. by its కార్యనిర్వహణాధికారి ...DHr/వాది
AND
గోసంగి అయ్యప్ప -JDr/ప్రతివాది

వేలం ప్రకటన

పై నంబరు డిక్రీ ప్రకారం DHr/ వాదికి ఇందలి JDr/ ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు JDr/ ప్రతివాది సంపూర్ణ హక్కు భుక్తములో ఉన్న ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 27-10-2025న గం॥ 10.30 ని॥ల** నుండి లగాయితూ వేలం వేయబడును కావున పాటదారులు 1/4 వంతు ధరావతు సొమ్ముతో హాజరు అయ్యి వేలం పాడుకొనవచ్చును. ఇతర వివరములకు శ్రీ కోర్టు వారి అమీనా గారిని గాని, DHr ప్లీడరు నుండి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం: ఇదివరలో తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట సబ్ రిజిస్ట్రీలో చేరిన గున్నేపల్లి అగ్రహారం గ్రామం తాలూకు జి.మెరక ఆర్.ఎస్. నెం. 36/1, ఎ. 0.20 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** గోసంగి వెంకటరత్నం భూమి. **పడమర:** పుంత. **ఉత్తరం:** కర్రా సుబ్బలక్ష్మి భూమి. **దక్షిణం:** ముత్తాబత్తుల నరసింహమూర్తి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు, ఈజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 40,000/-
Amin Value: Rs. 4,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై)

కళా వెంకట్రావు
DHr తరపు న్యాయవాది, అమలాపురం
సెల్: 9440147955

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

A.S. No. 38/2025

Between:
Kovvuri Sirisha Devi, W/o. late Srinivasa Rao, age 36 years, R/o. Akhil Apartments, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ...Appellant
AND
Gadiyam Lakshminarayana, S/o. Venkataramayya, age 49 years, R/o. D.No. 85-40-4/2, Model Colony, Opp: J.G.Gardens, Rajamahendravaram, E.G.Dist., ...Respondent

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎస్.ఆర్.ఎస్.నాయుడు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9966001900

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.648/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు పై దావాలో జారీ చేసిన అబెట్‌మెంటును రద్దు చేయమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంధము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.647/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చుటకు జరిగిన జాప్యమును క్షమించమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంధము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.649/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంధము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం

యి.పి. నెం. 55/2023 ఇన్
ఒ.ఎస్. నెం. 52/2017

బిట్వీన్:
సత్తి విజయలక్ష్మి -పిటిషనర్/ డి. హెచ్. ఆర్.
మరియు
కట్టా వెంకటలక్ష్మి -రెస్పాండెంట్స్/ జె.డి. ఆర్

పై నెంబరు యి.పి. నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తి **ది. 23-10-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావల్సిన వారు హాజరు అయ్యి షెడ్యూలు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ సబ్ రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం పట్టణం, 23వ వార్డులో గల మంగళవారపుపేట, డోర్ నెం. 23-354, పాత సి.ఎస్. నెం. 42-3-2, కొత్త సి.ఎస్. నెం. 42-3-2/2 గల డాబా ఇల్లుకు కొలతలు, హద్దులు.

1వ ప్రతి:
తూర్పు: కట్టా శ్యామల గారి ఇల్లు మరియు ఇందలి 2వ ప్రతి మరియు నరాల సోమాలమ్మ గారి స్థలము కొంత - 23.3 అ॥. **పడమర:** నరాల సోమాలమ్మ గారి ఇల్లు - 23.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇళ్ళ స్థలము - 12.3 అ॥ **దక్షిణం:** రాజవీధి - 12.3 అ॥.
పై హద్దుల మధ్య 31.2/3 చ॥గ॥లు = 26.42 మీటర్లు స్థలము మరియు యాజిమెంట్ హక్కులతో సహా.

2వ ప్రతి:
తూర్పు: నరాల సోమాలమ్మ గారి స్థలము - 3.4 అ॥. **పడమర:** 1వ ప్రతి గోడ - 3.4 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి గోడ - 5.0 అ॥. **దక్షిణం:** నరాల సోమాలమ్మ గారి ఇంటి గోడ, రాజవీధి - 5.0 అ॥
పై హద్దుల మధ్య 1.8/9 చ॥గ॥లు = 1.50 మీటర్లు స్థలము మరియు యాజిమెంట్ హక్కులతో సహా.

3వ ప్రతి:
తూర్పు: ఎమ్.సుబ్బారావు గారి బాత్రూమ్‌ల గోడ - 5.3 అ॥. **పడమర:** మునిని సుబ్బారావు మరియు ఇతరుల ఇళ్ళ స్థలము - 5.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి స్థలము - 6.3 అ॥. **దక్షిణం:** మునిని సుబ్బారావు గారి ఇంటి స్థలము - 6.3 అ॥.
పై హద్దుల మధ్య 3.2/3 చ॥గ॥లులో స్థలము, బాత్రూమ్‌లు, ఇందలి కట్టా వెంకటలక్ష్మి గారికి గల 1/3వ వంతు ఉమ్మడి హక్కు యాజిమెంట్ హక్కులతో సహా.

మొత్తం మూడు ప్రతులు కలిపి 34.7 చ॥గ॥ = 29.01 మీ॥లు విస్తీర్ణం గల స్థలము మరియు ఇందలి 1వ ప్రతి నందు గల డాబా ఇల్లు మరియు 2వ ప్రతి నందు గల యాజిమెంట్ హక్కులు, 3వ ప్రతి నందు గల బాత్రూమ్‌లు నందు హక్కులతో సహా.

బజారు ధర : 14,12,700/-
డి. హెచ్. ఆర్. ధర : 12,00,000/-
జె.డి.ఆర్. ధర : ఇవ్వలేదు
అమీనా ధర : 20,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బి.సదాశివరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9441474932